క్లుప్తంగా

● రక్షాబంధన్



రాఖీ పౌర్ణమి నేపథ్యంలో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజుకు ఎస్.కోట బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయ బీకే శైలజ మంగళవారం రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు. అనంతరం జ్ఞాపికలు అందజేశారు.

– శృంగవరపుకోట

వైభవంగా బంగారమ్మతల్లి పండగ



కోలాటం ఆడుతున్న మహిళలు

జామి: మండల కేంద్రంలో బంగారమ్మతల్లి పండగను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఏటా ఖరీఫ్ వరి నాట్లు పూర్తయిన అనంతరం అమ్మవారి పండగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామపెద్దలు తెలిపారు. గ్రామస్తులు డప్పువాయిద్యాలు, కోలాటాల మధ్య అమ్మవారి గద్దెకు చేరుకని పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

4న దేవుపల్లి ఉప సర్పంచ్ ఎన్నిక

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికను సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని ఎంపీడీఓ వై.వి. రాజేంద్రప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సభ్యులకు సమాచారం అందించి, ఎన్నికల నిర్వణకు అన్ని ఏర్పాట్లును త్వరలో చేయనున్నట్లు పేర్కొన్నారు.

సేవలకు గుర్తింపు



ఎస్ఐ గంగరాజుకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ దీపికా పాటిల్

గజపతినగరం: నేర నియంత్రణ, కేసుల పరిష్కారంలో చక్కటి పనితీరు కనబరిచిన జిల్లాలోని ఎస్ఐలకు జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో మంగళవారం అభినందించారు. గజపతినగరం ఎస్ఐ గంగరాజు కు ఎస్పీ ప్రశంసాపత్రం అందజేశారు.

నేడు సచివాలయ భవనం ప్రారంభం

లక్కవరపుకోట: మండలంలోని గంగుబూడి గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం ప్రారంభించనున్నట్లు పంచాయతీరాజ్ జేఈ వీరలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు భవనాన్ని ప్రారంభిస్తారని, సంబంధిత సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

బడి ఈడు పిల్లలను స్కూళ్లలో చేర్పించాలి



బానాదిలో సిటిజన్ అవుట్ రీచ్ సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ పట్నాయక్

వేపాడ: గ్రామాల్లో బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలను స్కూళ్లలో చేర్పించాలని ఎంపీడీఓ బి.ఎస్.ఎస్.కూర్మనాథ్ పట్నాయక్ తల్లిదండ్రులను కోరారు. బానాది, బల్లంకి సచివాలయాల పరిధిలో చేపడుతున్న జీఈఆర్, సిటిజన్ అవుట్ రీచ్ సర్వేలను మంగళవారం పరిశీలించారు. జగనన్న లేఅవుట్లతో పాటు సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న వారు తప్పనిసరిగా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. అలాగే బల్లంకి గ్రామసచివాలయాన్ని సందర్శించారు.

వీఓఏల వినతి



జెడ్పీటీసీ తవుడు, తుమికాపల్లి సర్పంచ్ త్రినాథరావుకు వినతిపత్రాలు అందజేస్తున్న వీఓఏలు

గజపతినగరం: వీఓఏల సమస్యలను పరిష్కరించాలని మండల వీఓఏల సంఘం అధ్యక్షురాలు కె.పార్వతి కోరారు. మండల కేంద్రంలో ఎంపీడీఓ కె.కిశోర్ కుమార్,జెడ్పీటీసీ గార తవుడు, తుమికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాథరావును వీఓఏలు మంగళవారం కలిసివినతిపత్రాలు అందజేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు సామంతుల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాష, క్రీడా దినోత్సవం

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం, భార త హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు ఉపాధ్యాయులు, అధ్యాప కులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుతల్లి, గిడుగు రామ్మూర్తి పంతులు, కవుల వేష ధారణ, సాంస్కృతిక, పిరమిడ్ ప్రదర్శనలు, డ్రిల్‌తో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



వేపాడ: మోడల్ స్కూల్‌లో గిడుగు రామ్మూర్తి, ధ్యాన్ చంద్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ఈశ్వరరావు, ఉపాధ్యాయులు



దత్తిరాజేరు: గడసాం ఉన్నత పాఠశాల విద్యార్థుల పిరమిడ్ విన్యాసం



చీపురుపల్లి రూరల్: చీపురుపల్లి మోడల్ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కృష్ణాజీ



లక్కవరపుకోట: మోడల్ స్కూల్‌లో గిడుగు, ధ్యాన్ చంద్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



లక్కవరపుకోట: జమ్మాదేవిపేట బాలికల ఆశ్రమ పాఠశాలలో రామ్మూర్తి పంతులు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు



జామి: బాంబో డ్రిల్ చేస్తున్న జామి ఉన్నత పాఠశాల విద్యార్థులు



గుర్ల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గిడుగు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామకృష్ణ, సిబ్బంది



గజపతినగరం: తెలుగు అధ్యాపకుడు శ్రీనివాసరావును సన్మానిస్తున్న ప్రభుత్వ డిగ్రీకళాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ



శృంగవరపుకోట: ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు లెక్చరర్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు



శృంగవరపుకోట: ధర్మవరం హైస్కూల్‌లో గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాల వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు



దత్తిరాజేరు: దత్తి ఉన్నత పాఠశాలలో భువన విజయం నాటిక ప్రదర్శన



కొత్తవలస: కంటకాపల్లి హైస్కూల్‌లో గిడుగు, ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



చీపురుపల్లి రూరల్: చీపురుపల్లి బాలికోన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు, తెలుగుతల్లి వేషధారణలో విద్యార్థినులు



చీపురుపల్లి రూరల్: గరివిడి మండలం కె.ఎల్.పురం ఉన్నత పాఠశాలలో ధ్యాన్‌చంద్, గిడుగు, తెలుగు తల్లి వేషధారణలో విద్యార్థులు



చీపురుపల్లి రూరల్: గరివిడి వెటర్నరీ కళాశాల విద్యార్థుల 2కే వాక్



చీపురుపల్లి రూరల్: గరివిడి మండలం తాటిగూడ ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



లక్కవరపుకోట: కొట్యాడ హైస్కూల్‌లో రామ్మూర్తి పంతులు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



వేపాడ: తెలుగు తల్లి, గిడుగు రామ్మూర్తి, కవుల వేషధారణలో వేపాడ హైస్కూల్ విద్యార్థులు



బొండపల్లి: కేజీబీవీ విద్యార్థినుల పిరమిడ్ విన్యాసాలు



గజపతినగరం: వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జీమేశ్వరరావు



కొత్తవలస: జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శంకర్



వేపాడ: వేపాడ హైస్కూల్ విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు

పేదల సంక్షేమమే సర్కారు లక్ష్యం



లబ్ధిదారుకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు

● 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట: పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట పట్టణంలోని గొల్లవీధి, రజక వీధిలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతి నిధులు, సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్ల పనితీరుపై పలువురి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అర్హతే కొల మానంగా పథకాలు అందిస్తున్నామని చెప్పారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, ఎస్.కోట,జామి, వేపాడ మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మోపాడ కుమార్, నాయకులు గొర్లె రవికుమార్, మమ్ములూరి జగన్నాథం, ఫోక్ అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు యడ్ల కిషోర్, బోజంకి శ్రీను, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, సర్పంచ్ పోతనాపల్లి వెంకటరావు, ఎంపీటీసీ కదారి అప్పయ్య, నాయకులు బుగత వెంకటేశ్వరరావు,ఎర్నమ్మ, కొటాన ఈశ్వరి, గనివాడ శ్రీను, పాపారావు, మజ్జి శేఖర్, కె.పాల్‌కుమార్, నాగిరెడ్డి రాము, రంధి అనంత్, మామిడి శంకర్, కడారి జయశంకర్, మోపాడ కోటి, పి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులనాయుడు

చీపురుపల్లిరూరల్: ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు, మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాలను వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా సైనికులు తిప్పి కొట్టాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ సోషల్ మీడియా సైనికులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి తట్టుకోలేక టీడీపీ తమ ఎల్లో మీడియా ద్వారా ప్రభుత్వం, వైఎస్సార్‌సీపీ నాయకులపై నిరంతరం అవాస్తవాలను ప్రచారం చేయిస్తూ, బురదచల్లుతున్నారని అన్నారు. వీరి తప్పుడు ప్రచారాలను ఎక్కడికక్కడ ఆధారాలతో తిప్పికొట్టి బుద్ధి చెప్పాలని సూచించారు. పార్టీ నాయకులు పతివాడ రాజారావు, సువ్వాడ అప్పలనాయుడు, రేవల్ల సత్తిబాబు, మీసాల శ్రీనివాసరావు, కోరుకొండ దాలయ్య, మొండేటి కిశోర్, గురాన జనార్దన్, ప్రసాద్, కామేష్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



దత్తిరాజేరు: టి భూర్జవలస పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు



జామి: తానవరంలో ఓటర్ల జాబితా పరిశీలిస్తున్న అధికారి లక్ష్మీనారాయణ

దత్తిరాజేరు: మండలంలోని టి.భూర్జవలస, సరయ్యవలస పోలింగ్ కేంద్రాలను నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల పరిశీలకులు, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి పి.రమేష్ మంగళవారం పరిశీలించారు. అలాగే ఆయా గ్రామాల ఓటర్ల జాబితాను పరిశీలించి, బీఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు. ఒక వ్యక్తికి దేశంలో ఎక్కడైనా ఒక చోటే ఓటు ఉండాలని, రెండు ఓట్లు ఉంటే, వారి అనుమతి మేరకు ఒకచోట ఓటు ఉంచి మరొక చోట తొలగిస్తున్నామని చెప్పారు. తహసీల్దార్ గురుమూర్తి, డీటీ రమేష్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

తొలగించిన ఓట్లపై సర్వే

జామి: మండలంలో తానవరం,జాగరం గ్రామాల్లో ఓటర్ల జాబితాలో తొలగించిన ఓట్లపై ఎన్నికల పరిశీలకుడు పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ మంగళవారం సర్వే చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాలో తొలగించిన ఓట్లకు సంబంధించి నిజనిర్ధారణకు ఆయా కుటుంబాల సభ్యులతో మాట్లాడారు. ఎలక్షన్ డీటీ నారాయణమ్మ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

తప్పులులేని ఓటరు జాబితానే లక్ష్యం



రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న ఈఆర్‌ఓ వెంకటేశ్వరరావు

గజపతినగరం: తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని గజపతినగరం నియోజకవర్గ ఈఆర్‌ఓ (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్) (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో మంగళవారం సమావేశమయ్యారు. ఓటర్ల సర్వే పూర్తయిందని, మృతి చెందిన వారి, వివాహం చేసుకుని అత్తారింటికి వెళ్లిపోయిన యువతుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని, ఒక వ్యక్తికి ఒకచోటే ఓటు ఉండాలని, అంతా సహకరించాలని కోరారు. అనంతరం ఓటర్ల జాబితాను పరిశీలించారు. తహసీల్దార్ అరుణకుమారి,ఎలక్షన్ డీటీ సతీష్‌కుమార్, వివిధ పార్టీల నాయకులు శీర రమణ,అట్టాడ లక్ష్మునాయుడు, ఎం.జగన్, ఏడుకొండలు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు తప్పనిసరి



జగనన్న లేఅవుట్‌లోని ఓ ఇంటిలో మరుగుదొడ్డిని పరిశీలిస్తున్న అధికారులు

మెరకముడిదాం: ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి తప్పనసరని ఎంపీడీఓ ఎం.రత్నం అన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలోని జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను గృహనిర్మాణశాఖ ఏఈ రమణమూర్తితో కలిసి మంగళవారం ఆమె పరిశీలించారు. లబ్ధిదారులతో ఆమె మాట్లాడుతూ నిర్లక్ష్యం చేయకుండా ఇళ్లు నిర్మించే సమయంలోనే మరుగుదొడ్లను కూడా నిర్మించుకోవాలని చెప్పారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం కావాలని కోరారు.

సులభంగా అర్థమయ్యేలా బోధన

గుర్ల: విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వినూత్నంగా పాఠాలను బోధించాలని రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ ఏఎంఓఎస్ కల్పన ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని వల్లాపురం హైస్కూల్‌లో ప్రేరణ మిత్ర కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో మంగళవారం ఆమె సమావేశం నిర్వహించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ప్రత్యేక తరగతులు నిర్వహించడమే ప్రేరణ మిత్ర కార్యక్రమ ఉద్దేశమని అన్నారు. ఎంఈఓ ఎస్.భానుప్రకాష్, హెచ్‌ఎం అప్పారావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలు, సావాసాలకు దూరంగా ఉండాలి

● జూనియర్ సివిల్ జడ్జి విజయచంద్ర



మాట్లాడుతున్న జడ్జి విజయచంద్ర

కొత్తవలస: విద్యార్థులు చెడువ్యసనాలు, సావాసాలకు దూరంగా ఉంటూ, శ్రద్ధగా చదువుకోవాలని కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఎస్.విజయచంద్ర సూ చించారు. మండలంలోని బలిఘట్టం గ్రామ సమీపంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రతీ ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ చాలా కీలక మైనదని, శ్రద్ధగా చదువుకున్న వారికే బంగారు భవిష్యత్ ఉంటుందని జడ్జి అన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిసాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. తోటి విద్యార్థులతో సోదర, స్నేహభావంతో మెలగాలని, ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదన్నారు. జీవితాలను నాశనం చేసే మాదక ద్రవ్యాల జోలి కి పోవద్దని సూచించారు. పలు చట్టాలను వివరించారు. న్యాయవాదులు ఎం.వి.గిరిబాబు, నందిపల్లి శ్రీరామ్మూర్తి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన

గజపతినగరం: సాగు యాజమాన్య పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం.స్వాతి అన్నారు. తుమికాపల్లి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ)సౌజన్యంతో రైతులకు వరిలో యాజమాన్య పద్ధతులపై మంగళవారం అవగాహన కల్పించారు. నాట్లు వేసిన వెంటనే కలుపు నివారణకు పైరజో సల్ఫ్యూరాన్ ఇథైల్‌ను ఎకరానికి 80 గ్రాముల చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. రైతుశిక్షణ కేంద్రం ఏడీఏ భారతి, ఏఓ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంతగవిరమ్మపేటలో..

శృంగవరపుకోట: వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఏడీఏ పి.చంద్రశేఖర్‌బాబు అన్నారు. సంతగవిరమ్మపేట గ్రామంలో రైతులకు వరిలో సస్యరక్షణ చర్యలు, కలుపునివారణ, ఎరువుల యాజమాన్యంపై మంగళవారం అవగాహన కల్పించారు. అలాగే రైతులు సొంతంగా విత్తనాలు తయారు చేసుకునే విధానాలను వివరించారు. ఏఓ కె.రవీంద్ర, సర్పంచ్ జి.కళావతి, వీఏఏలు రవి, భాస్కర్, వివేక్, శ్రీకాంత్, జెడ్‌బీఎన్‌ఎఫ్ ప్రతినిధి ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 473 మంది ఎంపిక



జాబ్‌మేళాకు హాజరైన యువత

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి అవంతీ సెయింట్ థెరీసా ఇంజినీరింగ్ కళాశాలలో ఏపీ స్కిల్ డవలెప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగాజాబ్ మేళా విజయవంత మైంది. టెక్ మహేంద్ర, వైఎస్‌కే ఇన్ఫోటెక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెటిరో డ్రగ్స్, యోకోహమా టైర్స్, జయభేరి ఆటో మోటివ్, సైనప్టిక్స్ ల్యాబ్స్, అల్ట్రాటెక్ సిమెంట్, వరుణ్ మోటార్స్ వంటి 16 కంపెనీల్లో ఉద్యోగాల కోసం ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జాబ్‌మేళాకు 1,674 మంది హాజరు కాగా 473 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని అవంతీ విద్యాసంస్థల డైరెక్టర్ ఏ.చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువాజయ ప్రసాద్ తెలిపారు. విజయనగరం జేఎన్‌టీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వి.ఎస్.వకుల జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన అవకాశాలను సద్వినియోగించుకుని, ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లా స్కిల్ డవలెప్‌మెంట్ అధికారి డాక్టర్ ఎస్.గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో జాబ్‌మేళాలు నిర్వహిస్తోందని తెలిపారు. అవంతి విద్యాసంస్థల ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్ , జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్లేస్మెంట్ అధికారి టి.భాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏఓ జి.అనిల్‌కుమార్, కళాశాల ప్లేస్మెంట్ అధికారి ఎన్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.